భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్
- గ్రామాల్లో జోరుగా ప్రచారం

షాద్‌నగర్ : పాత ఆగిర్యాల గ్రామంలో నృత్యాలు చేస్తు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రచారానికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

షాద్‌నగర్, నవంబర్ 8 : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మితే మనం మోసపోయి, గోస పడక తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై. అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం కొందుర్గు మండలం పాత ఆగిర్యాల తాండ, ఆగిర్యాల, లక్ష్మీదేవిపల్లి, పాత ఆగిర్యాల, ఎంకిర్యాల, ఎంకిర్యాలతండా, తిర్మన్‌దేవునిపల్లి, తంగేళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, ఎన్నికల హామీలను వివరించారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తీవ్రంగా శ్రమించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కుర్చీల కొట్లాట తప్ప ప్రజల బాగుకోసం పనిచేసే నాయకులు లేరని ఎద్దేవా చేశారు. మన ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని గుర్తించాలని, పనులు చేసే నాయకుడిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వంకాయల నారాయణరెడ్డి, రాజేశ్ పటేల్, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాంచంద్రయ్య, కృష్ణయ్య, రామకృష్ణ, రాంబాల్‌నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

షాద్‌నగర్‌టౌన్ : ప్రజలకు అండ.. బీఆర్ఎస్ జెండా అని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో కౌన్సిలర్లు జీ.టీ శ్రీనివాస్, అంతయ్య, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షాద్‌నగర్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గెలిపించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రాభివృద్ధి, సకల జనులకు పథకాలు అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీని నమ్మితే మోసపోతామని ప్రజలు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జూపల్లి శంకర్, సుధాకర్, శేఖర్, నందకిశోర్, శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం

నందిగామ: షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా నందిగామ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూనే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

షాద్‌నగర్‌రూరల్ : ఎమ్మెల్యే అభ్యర్థిఅంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఫరూఖ్‌నగర్ మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

కొత్తూరు : బీఆర్ఎస్ గెలుపుతోనే కొత్తూరు ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గోవింద్ రెడ్డి, జంగగళ్ల శివకుమార్, రవినాయక్, వెంకటేశ్, ఆంజనేయులు గౌడ్, రాఘవేందర్‌యాదవ్, బాలు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌చారి, విష్ణు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టండి

శంకర్‌పల్లి : అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని కొండకల్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాపారావు, ఎంపీటీసీలు సురేందర్‌రెడ్డి, యాదగిరి, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మద్ది ప్రశాంత్, భూపాల్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : రెడ్డిపల్లి, మోత్కుపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాద య్య గెలుపు ఖాయమని ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శివారెడ్డి, నర్సింహులు, నాయకులు రామేశ్వర్ రెడ్డి, శేరి పెంటారెడ్డి, సాయినాథ్, మహేందర్‌రెడ్డి, శంకర్, రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి తదితరులు

షాద్‌నగర్‌టౌన్ : కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటరును అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

కొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నందిగామ : బండోనిగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మొయినాబాద్‌లోని రెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నవీన్‌రెడ్డి

నందిగామ, నవంబర్ 8 : మండలంలోని ఉమ్మడి మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దేవునిమామిడిపల్లి, శ్రీనివాసుల గూడ, నసురుల్లబాద్ , మంచన్‌పహాడ్ గ్రామాల్లో రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుంది. మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. మాజీ ఎంపీటీసీ సుమిత్ర, వార్డు సభ్యులు వడ్ల పల్లవి మల్లేశ్, కుమ్మరి సత్తమ్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీను, రాజు, క్రాంతి, మహేశ్, ప్రభాకర్‌తో పాటు వందల మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మొదళ్లగూడ సర్పంచ్ ఉమా, మామిడిపల్లి ఎంపీటీసీ కట్న మాధవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా అరెకపూడి గాంధీ నామినేషన్

శేరిలింగంపల్లి/మియాపూర్ నవంబర్ 8: గులాబీ జెండా రెపరెపలు..కారు గుర్తుకే మన ఓటు..జై కేసీఆర్..జై జై గాంధీ అన్న అంటు శేరిలింగంపల్లి ప్రాంతం మారుమోగింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా అరెకపూడి గాంధీ నామినేషన్ పర్వం అట్టహాసంగా జరిగింది. బుదవారం వేలాది మంది కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో శేరిలింగంపల్లి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. వివేకానందనగర్ కాలనీలోని నివాసం నుంచి ర్యాలీగా బయలుదెరిన అరెకపూడి గాంధీ లింగంపల్లి తారానగర్ లోని శ్రీతుల్జాభవానీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనవాయితీగా అమ్మవారి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హామీద్‌పటేల్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, సింధూ ఆదర్శ్‌రెడ్డి, రోజాదేవిలతో పాటు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలతో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

నేడు ఎమ్మెల్యే కాలె యాదయ్య నామినేషన్

షాబాద్, నవంబర్ 8: చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కాలె యాదయ్య గురువారం నామినేషన్ వేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలిపారు. గురువారం ఉదయం 11గంటలకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి షాబాద్ చౌరస్తా నుంచి చేవెళ్ల మండల కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య తన తల్లి ఆశీర్వాదం తీసుకుని, చేవెళ్ల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేసి, మధ్యాహ్నం 12గంటల తర్వాత నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నారు.

కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా వసంతం నామినేషన్

షాబాద్, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బుధవారం ఒక నామినేషన్ వచ్చినట్లు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాం తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం తన నామినేషన్ పత్రాలను అధికారికి అందజేశారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కొండాపూర్, నవంబర్ 8 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం నుంచే స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యోపాసనం, పూర్ణాహూతి, ఉత్సవాన్తస్నపనములు వైభవంగా సాగాయి. అనంతరం స్వామి పుష్కరిణి చక్రతీర్థస్నానం, ధ్వజాఅవరోహణం, స్వామి శేష వస్త్రముల వేలాలు ముగిసాక హారతి, తీర్థప్రసాదముల పంపిణీని నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో బాణా సంచాల వెలుగుజిలుగుల మధ్య రథోత్సవం సందడిగా సాగింది.